శ్వాసక్రియ

1. సిట్రిక్ ఆమ్లంలో జరిగే వరుస చర్యలను అధ్యయనం చేసిన శాస్త్రవేత్త _____.
2. సిట్రిక్ ఆమ్లం ఏర్పడటానికి ఎసిటైల్ కొ ఎంజైమ్ A, నాలుగు కర్బన పరమాణువులు గల _____లో చేరుతుంది.
3. వాయు సహిత శ్వాసక్రియలో ఏర్పడే ఉత్పత్తులు _____.
4. ATPలో ఎక్కువశక్తి _____ అకర్బన అణువులో నిల్వ ఉంటుంది.
5. ADP శక్తిమంతమయిన ఫాస్ఫేట్ కలయికను _____ అంటారు.
6. గ్లూకోజ్ ఆక్సీకరణలో మొదటి దశ _____.
7. శ్వాసక్రియ చెందే పదార్థాన్ని_____ అంటారు.
8. కిణ్వనం వల్ల ఉత్పత్తి అయ్యే పదార్థాలు_____.
9. మైటోకాండ్రియాలో ఉండే లోపలి ముడతలను _____అంటారు.
10. మైటోకాండ్రియాలో ఉండే లోపలి విభాగం పేరు _____.
11. ఆక్సిజన్ లేకుండా సూక్ష్మజీవులు జరిపే శ్వాసక్రియను _____అంటారు.
12. శ్వాసక్రియలో మొదటి దశ _____.
13. శ్వాసక్రియ జరగడానికి అనుకూలస్థితిలో ఉండే కార్బోహైడ్రేట్ సరళ రూపం _____.
14. ఫలాలను శీతల స్థలంలో ఉంచినప్పుడు _____ రేటు తగ్గుతుంది.
15. ఒక గదిలో ఫలాలను _____ ఉష్ణోగ్రత మధ్య ఉంచినప్పుడు అవి త్వరగా పక్వానికి వస్తాయి.
16. చాలా రకాల బ్యాక్టీరియాలు ఆక్సిజన్ లభించినప్పుడు _____ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తాయి.
17. గరిష్ట శ్వాసక్రియ రేటు జరిగే ఉష్ణోగ్రత_____.
18. ATP విస్తరణ_____.
19. ఒక గ్లూకోజ్ అణువు పైరువిక్ ఆమ్లంగా ఏర్పడినప్పుడు పొందే నికర లాభం _____.
20. మొలకెత్తే విత్తనాల్లో జరిగే శ్వాసక్రియ_____.
21. కణ శ్వాసక్రియ _____ కణాంగములో జరుగుతుంది.
22. గ్లైకాలసిస్ చివరి దశలో ఏర్పడే ఆమ్లం _____.
23. ATPలో ఫాస్ఫేట్ అణువుల సంఖ్య _____.
24. జీవిలో వివిధ చర్యలు జరిగేందుకు అవసరమయ్యే శక్తిని అందించేవి _____.
25. శక్తి ఉత్పత్తి అయ్యే జీవక్రియ_____.
26. మైటోకాండ్రియాలను_____అని కూడా అంటారు.
27. శ్వాసక్రియ రేటును నియంత్రించే కారకాలు _____.
28. శ్వాసక్రియ రేటు ఎక్కడ గరిష్టంగా ఉంటుందో ఆ ఉష్ణోగ్రతను _____అంటారు.

29. సున్నపు తేటను పాలలా మార్చే వాయువు _____.
30. ఆక్సిజన్ లేనపుడు ఈస్ట్ కణాలు పైరువిక్ ఆమ్లాన్ని ఇథనాల్‌గా మారుస్తాయి. ఈ చర్యను _____ అంటారు.
31. క్రెబ్స్ వలయానికి మరో పేరు_____.
32. ఒక ATP అణువు జల విశ్లేషణలో విడుదలయ్యే శక్తి _____.
33. ఒక గ్లూకోజ్ అణువు పూర్తిగా ఆక్సీకరణం చెందితే నికరంగా ఏర్పడే ATP అణువుల సంఖ్య _____.
34. క్రెబ్స్ వలయంలో ఏర్పడే మొదటి స్థిర పదార్థం _____.
35. కేంద్రక పూర్వ జీవులలో శక్తి ఉత్పత్తిలో పాత్ర వహించే భాగం_____.

జవాబులు

1. సర్ హన్స్ క్రెబ్స్; 2. ఆక్సా ఎసిటిక్ ఆమ్లం; 3. కార్బన్ డై ఆక్సైడ్, నీరు; 4. చివరి ఫాస్ఫేట్ బంధం; 5. ఫాస్ఫారిలేషన్; 6. గ్లైకాలసిస్;7. శ్వాసక్రియాధారం; 8. ఇథనాల్, లాక్టిక్ ఆమ్లం; 9. క్రిస్టే; 10. మాత్రిక; 11. అవాయు శ్వాసక్రియ; 12. గ్లైకాలసిస్; 13. గ్లూకోజ్; 14. శ్వాసక్రియ; 15. 30-40°C; 16. లాక్టిక్; 17. 30-40°C; 18. ఎడినోసిన్ ట్రై ఫాస్ఫేట్; 19. 2 ATP; 20. వాయుసహిత శ్వాసక్రియ; 21. మైటోకాండ్రియా; 22. పైరువిక్ ఆమ్లం; 23. 3; 24. ATP; 25. శ్వాసక్రియ; 26. శక్తి ఉత్పాదక కేంద్రాలు; 27. ఉష్ణోగ్రత, ఆక్సిజన్; 28. అత్యంత అనుకూల ఉష్ణోగ్రత; 29. కార్బన్ డై ఆక్సైడ్. 30. కిణ్వనం; 31. సిట్రిక్ ఆమ్ల వలయం; 32. 7200 కేలరీలు; 33. 38; 34. సిట్రిక్ ఆమ్లం; 35. కణత్వచం;